
క్లుప్తంగా

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన దినేష్ కులాచారికి గురువారం నగరంలో మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను అందజేశారు. ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలనే ఉద్దేశంతో అందరికీ అందజేస్తున్నానని మంచాల జ్ఞానేందర్ తెలిపారు. ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 28న నిర్వహించనున్న 'తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్' ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు మురళి తెలిపారు. ఈమేరకు గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజేందర్, అశోక్, నర్సయ్య, పోసాని, రాజేశ్వర్, బాబు, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వన్‌టౌన్ సీఐ విజయ్ అన్నారు. కోటగల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. నగర కార్యదర్శి మహేష్, విశాల్, దీపిక, సందీప్, వేణు, బాబురావు, వరదరాజ్, సంతోష్, పాఠశాల ఇన్‌చార్జి మాధవి తదితరులు పాల్గొన్నారు.

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలి



నిజామాబాద్‌అర్బన్: కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్ అన్నారు. నాగారంలోని డైట్ కళాశాలలో గురువారం 'విద్యారంగ సమస్యలు–పరిష్కారం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకవర్గాలు విద్యారంగంపై బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తున్నాయన్నారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10%, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు ఇవ్వాలన్నారు. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సమాజంలో శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించేలా ఛాత్రోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నాయకులు గణేష్, పద్మనాభం, సంజీవ్, అరవింద్, సోహెల్, భాస్కర్ స్వామి, వెంకటేష్, రవి, తరుణ్, అరవింద్, మహేష్, బొజ్జా, తరుణ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు



బాల్కొండ: మండల కేంద్రంలో నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నిబంధనలు, నియమాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. వాహనదారులకు కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముప్కాల ఎస్సై భాస్కరాచారీ, పీఆర్వో స్వామి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ముప్కాల్ మండల కేంద్రంలో న్యూ హరిజోన్స్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు.

ఓటును హక్కుగా భావించాలి





తెయూలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న తెయూ రిజిస్టర్ ప్రొఫెసర్ యాదగిరి.. ధర్పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

డిచ్‌పల్లి/తెయూ(డిచ్‌పల్లి)/సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటును తమ హక్కుగా భావించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో, మోపాల్, ధర్పల్లి మండలకేంద్రాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. సిరికొండలో తహసీల్దార్ రవీందర్‌రావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలల రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ప్రాజెక్ట్ చైర్మన్ సూర్య ప్రకాష్ విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. నగరంలోని తెరవే(తెలంగాణ రచయితల వేదిక) కార్యాలయంలో ప్రేమ్‌లాల్ మాట్లాడుతూ.. 18ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరు జాబితాతో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. తెయూ ఎన్ఎస్ఎస్ యూనిట్ –1, 2 ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీని రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి ప్రారంభించారు. ఆయా మండలాల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోర్గాం(పి)లో..



నగరంలో మాట్లాడుతున్న రోటరీ జేమ్స్ ప్రతినిధులు



డిచ్‌పల్లి ఉన్నత పాఠశాలలో మానవహారం చేపట్టిన విద్యార్థులు



సిరికొండలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సాదాసీదాగా రూరల్ మండల సమావేశం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం సాదాసీదాగా ముగిసింది. ఎంపీపీ బానోత్ అనూష అధ్యక్షతన కొనసాగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు నివేదికను చదివి విన్పించారు. ఈసందర్భంగా గుండారం మీదుగా నవీపేట్, బాసర వరకు బస్సు ట్రిప్పుల సంఖ్య పెంచాలని గుండారం ఎంపీటీసీ అంకల గంగాధర్ సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా వచ్చే నెల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించబోమని సమావేశం తీర్మానం చేసి విద్యుత్ అధికారులకు తెలియజేశారు. ఐకేపీ రుణాలు అర్హులకు అందించాలని, లబ్ధిదారుల సంతకాలు లేకుండా ఇవ్వవద్దని చర్చించారు. పలు అంశాలపై సభ్యులు, సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం ఫిబ్రవరి 1తో సర్పంచుల పదవీకాలం ముగియనుండటంతో వారిని సన్మానించారు. సమావేశంలో జెడ్పీటీసీ సుమలతా గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, ఎంపీడీవో మల్లేష్, ఎంపీవో మధురిమ, ఏపీఎం మహేష్, ఏపీఓ పద్మ, డీటీ రంజిత్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కటారి రాములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం మూలంగా నష్టపోతున్న కార్మికులకు జీవన భృతి నెలకు రూ.4500 అందించాలన్నారు. కేరళ ప్రభుత్వం తరహాలో కమిషన్ లేకుండా రుణ ఏర్పాట్లు చేయాలని యాప్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. సంఘ సభ్యులు కృష్ణ, నర్సయ్య ఆటో యూనియన్ నాయకులు కృష్ణ, జావిద్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్‌అర్బన్: క్రీడలు శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. నగరంలోని విశ్వవికాస్ హైస్కూల్‌లో గురువారం స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ పాల్గొని, క్రీడాపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీల్లు గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా నిత్యం సాధన ద్వారా విజయం వైపు పయనించే విధంగా కృషి చేయలని తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ అప్పారావ్, ప్రిన్సిపల్ సుస్మిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మేయర్

నూతన కార్యవర్గం ఎన్నిక..



నిజామాబాద్ సిటీ: నగరంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గీత భవనం గౌరవ అధ్యక్షుడు నరేందర్‌రావు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎంఎస్ నర్సింహచార్యులు, ప్రధాన కార్యదర్శి మేడిచర్ల ప్రభాకర రావు, ఉపాధ్యక్షుడు యోగ రామచంద్రం, కోశాధికారి ఆరెట్టి లక్ష్మీనారాయణ, ఉప కార్యదర్శులుగా జనగామ చంద్రశేఖరశర్మ, గంగాధర్, బోధన్ కార్యదర్శిగా అశోక్ కులకర్ణి, నిర్మల్ కార్యదర్శిగా వెంకటరమణ, గవర్నింగ్ సభ్యులుగా బొడ్డు దయానంద్, షేర్ల దయనంద్, వెంకట స్వామి, జీఎం శంకర్, అశోక్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది ఎంఎస్ శ్రీహరి ఆచార్య వ్యవహరించారు. అనంతరం సభ్యులు లోక కల్యాణం కోసం పుష్య పౌర్ణిమ గీత యజ్ఞం చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి ఎంపీటీసీ ఆల్లోల్ల బాలగంగాధర్ తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి సాయిలు, తిరుపతి, రత్నం, గణేష్, వెంకన్న, నర్సయ్య, నారాయణలున్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని లక్ష్మాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక సహాయంతో 42 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముస్కు సాయరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు దుస్తులను అందజేశారు. లక్ష్మాపూర్, మునిపల్లి సర్పంచ్‌లు రమావత్ కైలాస్, చిన్న సాయరెడ్డి, ఎంపీటీసీ అను, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఎంఈవో శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సన్మానాలు

ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం



డిచ్‌పల్లి: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో గురువారం డిచ్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎంపీటీసీ నర్సయ్య, కంచెట్టి గంగాధర్, పొలసాని శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, రాంచందర్‌గౌడ్, నర్సయ్య, ఎల్లారెడ్డి, రమేష్‌గౌడ్ ఉన్నారు.



ఖలీల్‌వాడి: ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతీమ్, బాన్సువాడ నియోజకవర్గ నేత మధుసూదన్‌రెడ్డి, ఫుతీన్ సన్మానించారు.

పిట్ల కృష్ణ మహారాజ్‌కు..



సుభాష్‌నగర్: అయోధ్యలోని బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి వెళ్లి, ఇందూరుకు విచ్చేసిన మల్లారం పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్‌కు గురువారం నగరశివారులోని లక్ష్మీ గణపతి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు సన్మానించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, సహ కార్యదర్శి దాత్రిక రమేష్, నగర అధ్యక్షుడు కోడిమెల శ్రీనివాస్, నగర కార్యదర్శి రాంప్రసాద్ చటర్జీ పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షులకు..



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో గురువారం మాల మహానాడు నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అనంపల్లి ఎల్లయ్యను రాష్ట్ర కమిటీ సభ్యులు సన్మానించారు. ఎల్లయ్య సేవలను గుర్తించి సన్మానించినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు తలమల హసేన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబురావు, కార్యదర్శులు జానయ్య, మన్నె కిష్టయ్య, జిల్లా ప్రతినిధులు బత్తుల కిష్టయ్య, వినయ్ కుమార్, మంచాల వెంకటస్వామి ఉన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి..



సిరికొండ: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా దినేష్ కులాచారి గురువారం నగరంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి మండల పార్టీ శ్రేణులు తరలివెళ్లి, జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శ్రావణ్‌రెడ్డి, ధర్పల్లి బాబురావు, గోపి, మారుతి, స్వామి, అజయ్, గణేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..

తపస్ ఆధ్వర్యంలో..



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం తపస్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షురాలు పరళి కృష్ణవేణి, ఉపాధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, మండల అధ్యక్షురాలు శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



ఖలీల్‌వాడి: నగరంలోని శ్రామిక భవన్‌లో గురువారం భారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్లు, స్టిక్కర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, సుధాకర్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. నాయకులు రాజేశ్వర్, వెంకన్న, మల్లేశ్,కిషన్,మురళి, సాయరెడ్డి ఉన్నారు.

సమాచారం..

నేడు స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల శ్రీవారి ఆలయంలో నేడు పుష్యమి నక్షత్రం సందర్భంగా 15ఏళ్లలోపు పిల్లలకు స్వర్ణామృత ప్రాశన దివ్యౌషధాన్ని పంపిణీ చేయనున్నట్లు ఆలయ కమిటీ సేవా సభ్యులు నర్సింహాదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు ఔషధం అందించనున్నామన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ ఔషధాన్ని వేయించగలరని ఆయన కోరారు.

గ్రామసభ నిర్వహించాలి

రుద్రూర్: రాయకూర్‌లో గ్రామ సభ నిర్వహించాలని అంబేడ్కర్ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కొన్ని నెలలుగా గ్రామ సభ జరపడం లేదని, జీపీ పాలకవర్గం పదవీ కాలం త్వరలో ముగియనున్నందున గ్రామ సభ వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బిర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,125	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,150		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కెప్టెన్ మిల్లర్(తెలుగు)-10.30 హనుమాన్(తెలుగు)- 1.20, 4.25,7.30, 10.30
స్క్రీన్-2	అయలాన్ -10.30,4.30,10.30 గుంటూరుకారం -1.30,7.30
స్క్రీన్-3	ఫైటర్(హిందీ)3డీ-10.20, 4.25,7.20,10.35 కెప్టెన్ మిల్లర్(తెలుగు)- 1.30,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైటర్(హిందీ)-3డీ-8.40,12.15, 3.50, 7.25,11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00,3.20, 6.40,10.00
స్క్రీన్-3	గుంటూరుకారం-3.40, 10.10 నా సామిరంగ(తెలుగు)-7.00
స్క్రీన్-4	అయలాన్(తెలుగు)-12.50,7.20 కెప్టెన్ మిల్లర్(తెలుగు)-4.10,10.40
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	ఫైటర్(హిందీ)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	కెప్టెన్ మిల్లర్ (తెలుగు)

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు



డిచ్‌పల్లి నుంచి బయలుదేరుతున్న నాయకులు



ధర్పల్లి మండల కేంద్రం నుంచి..

డిచ్‌పల్లి/ధర్పల్లి/సిరికొండ/ఇందల్వాయి: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గురువారం కాంగ్రెస్ పార్టీ బూత్‌లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆయా మండలాల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, ఆర్మూర్ బాలరాజ్, బాకారం రవి, నవీన్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, కుందేళ్ల శ్రీనివాస్, సంతోష్, సురేష్‌రెడ్డి, ఆసిఫ్, నర్సారెడ్డి, లియాఖత్‌అలీ, రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధాకర్, మోతీలాల్, మహిపాల్, గంగాధర్, అంబర్‌సింగ్, ఒడ్డెరాజు, ఎంపీటీసీ నర్సయ్య, నాయకులు పొలసాని శ్రీనివాస్, అశోక్ ,శ్రీనివాస్, భూమయ్య, మధు, వాసుబాబు, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, పెద్దోల్ల శ్రీను, కంచెట్టి గంగాదర్, రాంచందర్ గౌడ్, ధర్మాగౌడ్, నరేందర్ ఉన్నారు.



సిరికొండ నుంచి..



ఇందల్వాయి నుంచి..

విద్యార్థులకు ఐడీ కార్డుల వితరణ



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డులను కాంగ్రెస్ నాయకుడు బండారి నరేష్ విరాళంగా అందజేశారు. హెచ్ఎం భూపాల్‌సింగ్, ఉపాధ్యాయులు వినోద్, పంచశీల, జ్యోతి, గంగాధర్ ఉన్నారు.

పరేడ్ వీక్షణకు ఎంపిక



సిరికొండ: దేశ రాజధానిలో గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే పరేడ్‌ను తిలకించడానికి సిరికొండ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి ముఖేష్ ఎంపికైనట్లు హెచ్ఎం కల్పన గురువారం తెలిపారు. పరేడ్‌తో పాటు ప్రధానమంత్రితో భేటీ, ప్రధానమంత్రి కార్యాలయ సందర్శన, ప్రముఖ చారిత్రాత్మక ప్రదేశాల సందర్శన ఉంటుందని తెలిపారు. చదువులో ప్రతిభ కలిగిన విద్యార్థి కావడంతో ఈ పర్యటనకు ఎంపికయ్యాడని ఆమె తెలిపారు. విద్యార్థిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.